క్లుప్తంగా

1,256 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు

పాన్‌గల్: నూనెగింజల ఉత్పత్తుల పెంపులో భాగంగా మండలానికి 1,256 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు కేటాయించినట్లు వ్యవసాయ ఏడీఏ తిప్పేస్వామి అన్నారు. బుధవారం వేరుశనగ విత్తనాలను మండలస్థాయి కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, రవికుమార్, వెంకటేష్ నాయుడు, బ్రహ్మయ్య, పుల్లారావు, ప్రసాద్‌గౌడ్, వెంకటయ్యయాదవ్, ఏఈఓలు శైలాజ, అఖిల, షర్మిలాదేవి, నరేష్ పాల్గొన్నారు.

కనీస వేతనం చెల్లించాలి

కొత్తకోట: ఆర్పీలు (రిసోర్స్ పర్సన్స్)లకు నెలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కోరుతూ సీఐటీయు ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ సైదయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మెప్మా రిసోర్స్ పర్సన్ యూనియన్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి లావణ్య, జిల్లా కోశాధికారి బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న మూడునెలల వేతనాలు విడుదల చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఆర్పీలు యాస్మిన్, పద్మ, అంజుమ్, స్వప్న, సుజాత, లక్ష్మి, జలజ, మీనాక్షి, సౌజన్య పాల్గొన్నారు.

గోశాలకు విరాళం

కొత్తకోట: విశ్వకర్మ జయంతిని పరస్కరించుకొని మండలశివారులో దాసోహం కోసలేంద్రస్య పంచవటి గోశాలకు వనపర్తికి చెందిన విశ్వకర్మ గాయత్రి ఆశ్రమానికి చెందిన వారు విరాళం రూ.50,001 అందజేశారు. కార్యక్రమంలో శ్రీకాంతఆచారి ఆశ్రమం అధ్యక్షుడు అరుణ్‌కుమార్, హయగ్రీవాచార్యులు, ప్రధాన కార్యదర్శులు ఆంజనేయులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలి

వనపర్తిటౌన్: మానవ అక్రమ రవాణాకు నిరుపేద, మధ్యతరగతి ప్రజలే అధికంగా బలవుతున్నారని, అప్రమత్తత, చైతన్యంతోనే మెలగాలని ఏఎంఓ మహానంది, సీఎంఓ ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా మండలి నిర్వహించిన శిక్షణలో మాట్లాడారు. కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ అంబర్‌సింగ్, కృష్ణవేణి, కేజీబీవీ శ్రీలత పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా మేర్వరాజు

అమరచింత: పట్టణానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు మేర్వరాజును నారాయణపేట జిల్లా బీజేపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారని ఆపార్టీ రాష్ట్ర నాయకుడు బంగ్లా లక్ష్మికాంత్‌రెడ్డి తెలిపారు. మేర్వ రాజు ఎంపిక పట్ల క్యామ భాస్కర్, వెంకటేశ్వర్లు, రాకేష్ శెట్టిలు హర్షం వ్యక్తం చేశారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

చిన్నంబావి: ఎన్నికల హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని బీజేపీ రాష్ట్ర నాయకుడు ధారాసింగ్ అన్నారు. ఆయన మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజాసంక్షేమాన్ని పక్కకు పెట్టి కమీషన్ పాలన నడుస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు చిన్న మల్లయ్య, మండ పార్టీ అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్‌రెడ్డి, గణేష్‌రెడ్డి, బొట్టు చెన్నయ్యకత్తి జానీ, సాయి ప్రణీత్‌గౌడ్, నంది శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

జిల్లాను అగ్రగామిగా నిలపడమే ధ్యేయం

ఖిల్లాఘనపురం: జిల్లాను విద్యా, వైద్యం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపాలన్న ధ్యేయంతో పనిచేస్తున్నామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మామిడిమాడ ఉన్నత పాఠశాలలో వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'శతశాతం విద్యార్థుల భవిష్యత్తు తల్లిదండ్రుల ప్రేరణ' నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో రవీందర్ ఎంఈఓ జయశంకర్, హెచ్‌ఎం చెన్నప్ప, సింగిల్ విండో చైర్మన్ మురళీధర్‌రెడ్డి, పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

మదనాపురం: మండలంలోని నర్సింగాపురంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు భక్షి హనుమాన్‌రావు బీట్ల శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు ఎర్రనాగన్న, సాకాలి రాజకుమార్, యూత్ అధ్యక్షుడు ఏవో మానెంకొండ పాల్గొన్నారు.

ఎస్వీ రామారావు సేవలు చిరస్మరణీయం

వనపర్తి విద్యావిభాగం: ఆచార్య ఎస్వీ రామారావు చేసిన తెలుగు సాహిత్య సేవలు చిరస్మరణీయమని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. బుధవారం మాట్లాడుతూ.. ఆచార్యుడిగా విమర్శకుడిగా, పరిశోధకుడిగా తెలుగు సాహిత్యానికి ఎనలేని సేవలందించిన రామారావు ఆకస్మిక మృతి ఎంతో బాధాకరమన్నారు.



వనపర్తి మార్కెట్‌యార్డ్‌లో జెండా ఎగురవేస్తున్న శ్రీనివాస్‌గౌడ్



డీసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో..



ఖిల్లాఘనపురం మండలం అప్పారెడ్డిపల్లిలో..

ప్రజాపాలన దినోత్సవం

సాక్షి నెట్‌వర్క్ : జిల్లాలో అన్ని మండలాల్లో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలలో, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను అధికారులతో ఎగురవేశారు. అనంతరం మహనీయుల త్యాగాలను స్మరించుకొన్నారు. అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.



ఆత్మకూర్‌లోని మార్కెట్‌యార్డు వద్ద



వీపనగండ్ల ఎంపీడీఓ కార్యాలయంలో



శ్రీ రంగాపురం జెడ్పీ పాఠశాలలో..



గోపాల్‌పేట రెవెన్యూ కార్యాలయంలో..



ఆత్మకూర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద



పాన్‌గల్ ఎంపీడీఓ కార్యాలయంలో..



అమరచింత ఎంపీడీఓ కార్యాలయంలో



అమరచింత మున్సిపల్ కార్యాలయంలో..



చిట్యాల పాఠశాలపై జాతీయ జెండా ఆవిష్కరణ

ముగిసిన ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడలు



పెద్దమందడిలో..



ఆత్మకూర్‌లో బహుమతులతో విద్యార్థులు

కొత్తకోట రూరల్: పెద్దమందడిలో జెడ్పీహెచ్‌ఎస్ మైదానంలో బుధవారం మండలస్థాయి అండర్-14, అండర్-17 బాలబాలికల కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడల పోటీలు విజయవంతంగా ముగిశాయి. వనపర్తిలో జిల్లా స్థాయి టోర్నమెంట్లలో పాల్గొనే పెద్దమందడి జట్లను ఎంపిక చేసినట్లు ఎంఈవో మంజులత తెలిపారు. ఉదయం జరిగిన ప్రారంభోత్సవంలో పీఏసీఎస్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి బొలెమోన్ కుమార్, ఎంఈఓ మంజులత, ఎమ్మార్వో సరస్వతి, మాజీ జెడ్పీటీసీ వెంకటస్వామి, టీజీ పీడీ అసోసియేషన్ అధ్యక్షుడు రామ్మోహన్, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు శాంతన్న, వరప్రసాద్, మాజీ ఎస్‌ఎంసీ చైర్మన్ రవి, పీఈటీలు అనిల్‌కుమార్, పాల్గొన్నారు.

ఆత్మకూర్: మండలస్థాయి ఎస్‌జీఎఫ్ పోటీల్లో ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థినులు సత్తాచాటారని వ్యాయామ ఉపాధ్యాయురాలు సంతోష మురళి తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ బాలరాజు విద్యార్థులను అభినందించారు.

కొత్తకోట రూరల్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో భాగంగా బుధవారం పట్టణ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ పోటీల్లో అమడబాకుల మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తాం



కొత్తకోటలో పాల్గొన్న బీజేపీ నాయకులు



అమరచింతలో రక్తదానం చేస్తున్న నాయకులు

కొత్తకోట: తెలంగాణ విమోచన దినత్సోవాన్ని బుధవారం పట్టణ బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో కొత్తకోట చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్దార్ వల్లభాయి పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి, జెండాను ఎగురవేసారు. అనంతరం బీజేపీ పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సామాన్యులు సాయుధులై తిరగబడ్డారని గుర్తు చేశారు.

అమరచింత: రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని బీజేపీ రాష్ట్ర నాయకులు నాగూరావు నామాజీ, బంగ్లా లక్ష్మికాంత్‌రెడ్డి అన్నారు. పీఎం మోదీ జన్మదినంను పురస్కరించుకొని రక్తదాన శిబిరంతో పాటు పార్టీ పరంగా నిర్వహించిన విమోచన దినోత్సవ కార్యక్రమాల్లో వారు పాల్గోన్నారు.రక్తదాన్ని దానం చేయ్యడం ద్వార ప్రాణప్రాయ పరిస్థితుల్లో ఆస్పత్రులలో ఉన్న రోగులకు ప్రాణదాతలుగా మారుతారని బీజేపీ రాష్ట్ర నాయకుడు బంగ్లాలక్ష్మికాంత్ రెడ్డి, నాగురావు నామాజీ అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షురాలు మంగలావణ్య, సీనియర్ నాయకుడు మేర్వరాజు, మరాఠి అశోక్, వెంకటేశ్వర్లు, పసుల నీరజ్, మల్లారెడ్డి, వినోద్, భరత్, హరీష్, దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని బస్టాండు దగ్గర బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బీజేపీ ఓబీసీ జిల్లా ఇంచార్జి అధ్యక్షుడు బెన్నూరు ఆశన్న ఆధ్వర్యంలో బస్టాండులో వల్లబాయ్‌పటేల్ తదితర దేశనాయకుల చిత్ర పటాలను ఏర్పాటు చేసి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన తో పాటుగా జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు దాసర్ల భూమయ్య, విక్రం, బుచ్చిబాబు రాంచంద్రి, వెంకట్రాములు, శ్రీను పాల్గొన్నారు.

చేతివృత్తులకు ఆద్యుడు విరాట్ విశ్వకర్మ



ఆత్మకూర్‌లో పూజలు చేస్తున్న విశ్వకర్మ నాయకులు

వనపర్తి : విరాట్ విశ్వకర్మ చేతివత్తులకు ఆద్యుడని చీఫ్ విప్ మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ ఆవరణలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు చీఫ్‌విప్ ముఖ్యఅతిథిగా హాజరై విశ్వకర్మ చిత్రపటానికి పూలు వేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆయనతోపాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ విశ్వఖర్మ చేతివత్తులకు ఆద్యుడని చెప్పారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యానాయక్, అదనపు కలెక్టర్ యాదయ్య, జిల్లా అధికారులు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, బ్రహ్మాచారి, పాల్గొన్నారు.

వనపర్తిటౌన్: బ్రహ్మం గారు రాసిన కాలజ్ఞానం చరిత్ర ఉన్నంత వరకు నిలిచి ఉంటుందని విశ్వకర్మ దేవాలయ అధ్యక్షుడు యాదాచారి, మాజీ కౌన్సిలర్ బ్రహ్మోచారి అన్నారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని బ్రహ్మంగారి ఆలయంలోని మూలవిరాట్‌కు అభిషేకాలు చేశారు.

ఆత్మకూర్: స్వర్ణకారుల ఆరాధ్యదైవం విశ్వకర్మ జయంతిని పనట్టణంలో శ్రీ నీలకంతేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భారి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాడికృష్ణమూర్తి, బంగారుశ్రీనివాసులు, గాడిలక్ష్మినారాయణ, బంగారుభాస్కర్, ప్రకాష్, శాంతాచారి, రవి, నరేష్, రాజు, బాల్‌రాజు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: మండలకేంద్రంలో బుధవారం విశ్వకర్మ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శోభయాత్రను గ్రామంలోని పురవీధుల్లో పెద్ద ఎత్తున నిర్వహించారు. అనంతరం గ్రామ సమీపంలోని సొడమ్మగుట్టపై ఉన్న వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం దగ్గరకు యాత్రను తీసుకెళ్లి అభిషేకం తదితర పూజలు నిర్వహించారు.

అమరచింత: పట్టణంలోని విశ్వకర్మ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. విశ్వఖర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వడ్ల గోపాల్, ఈశ్వరయ్య, చంద్రశేఖరచారి, దాసరపల్లిబ్రహ్మం, వడ్ల బ్రహ్మం,వడ్ల నాగరాజ్ పాల్గొన్నారు.

ఇష్టంతో చదవాలి

వనపర్తిటౌన్: విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివినప్పుడే ఉన్నత ఫలితాలు వస్తాయని ఇంపాక్ట్ మోటివేషనల్స్ స్పీకర్, తెలంగాణ ఈగల్ సోల్జర్ జి.ఉత్తరయ్య అన్నారు.జిల్లా కేంద్రంలోని బండార్ నగర్ ప్రైమరీ స్కూల్‌లో వ్యక్తిత్వ వికాసం , మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

ప్రధాని మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యం



శ్రీరంగాపురంలో రక్తదాన శిబిరంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

వనపర్తి రూరల్: ప్రధాన మంత్రి నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా పెబ్బేరు, శ్రీ రంగాపురం మండల కేంద్రంలో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బీజేపి పార్టీ జిల్లా అధ్యక్షులు డి నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు గౌని వేమారెడ్డి, మాజి జెడ్పి చైర్మన్ ఆర్ లోక్‌నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్ పాల్గొని కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షుడు కావలి క్రాంతికుమార్, విషువర్ధ, నాగరాజుయాదవ్ పాల్గొన్నారు.

మదనాపురం: మండల కేంద్రంలో బుధవారం మండలఅధ్యక్షుడు వంగూరు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పీఎం నరేంద్రమోదీ పుట్టినరోజు సందర్భంగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా మహబూబ్‌నగర్ పార్లమెంటు కన్వీనర్ పవన్‌కుమార్‌రెడ్డి దేవరకద్ర నియోజకవర్గం ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి, రక్తదాన శిబిరం ప్రారంభించారు.

పాన్‌గల్: పీఎం నరేంద్రమోదీ జన్మదిన వేడుకలు బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శివాలయంలో ప్రత్యేక పూజలుచేసి బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కో కన్వీనర్ అన్వేష్, జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు ప్రవీణ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు శివరామ్‌యాదవ్, రామకృష్ణ, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: పీఎం నరేంద్రమోదీ జన్మదినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల ఇంచార్జి సీతారాములు, మండల అధ్యక్షుడు బుచ్చిబాబుగౌడ్ జిల్లా ఎస్టీమోర్చా అధ్యక్షులు రవినాయక్, జిల్లా పంచాయతీరాజ్ సెల్ కన్వీనర్ విక్రం, జిల్లా కౌన్సిల్ మెంబర్ సత్యనారాయణ, మండలప్రధాన కార్యదర్శి దశరథం, గోపాల్‌రెడ్డి, లాలునాయక్, ఉపాధ్యక్షుడు రాజు పాల్గొన్నారు.



ఖిల్లాఘనపురంలో..



పాన్‌గల్‌లో మోదీ చిత్రపటంతో బైక్ ర్యాలీ



పాలెంలో రక్తదానం చేస్తున్న బీజేపీ నాయకులు



పాలికెపాడులో స్వీట్లు పంచుతున్న నాయకులు

ఆత్మకూర్: పీఎం జన్మదిన వేడుకలను ఆత్మకూర్‌లో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసి కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్రనాయకుడు రాము, అశోక్‌భూపాల్, ఆంజనేయులు, దండురవి, నరేష్, తమ్మలివిజయ్, విష్ణువర్ధన్‌రెడ్డి, ఎల్లన్న, రాము ఉన్నారు.

కొత్తకోట రూరల్: రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. పీఎం మోదీ పుట్టినరోజు సందర్భంగా పాలెం గ్రామంలో బీజేపీ అధ్యక్షుడు నరసింహ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు డోకూరు పవన్‌కుమార్, జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఎద్దుల రాజవర్ధన్‌రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ ఇన్‌చార్జి కొండా ప్రశాంత్‌రెడ్డి, నారాయణమ్మ, ఆర్మీ బాలస్వామి, భరత్ భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు పోరాటంతోనే తెలంగాణ విమోచనం



వనపర్తిలో నివాళులర్పిస్తున్న నాయకులు



మదానపురం లో బైక్ ర్యాలీ..



అమరచింతలో సీపీఎం ఆధ్వర్యంలో ..



పాన్‌గల్‌లో ..

కొత్తకోట: వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులే అని సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి బొబ్బిలి నిక్సన్,నరసింహా, ప్రసాద్, కురుమన్న యాదవ్, భాస్కర్, నాగన్న, వెంకటన్న పాల్గొన్నారు.

మదనాపురం : రైతంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో మండలంకేంద్రంలో బుధవానరం సీపీఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మండ్లరాజు మండల కార్యదర్శి వెంకటరాములు. చీర్ల ప్రసాదు, విష్ణు. మణివర్ధన్. చిరంజీవి పాల్గొన్నారు.

పాన్‌గల్: పేదలకు పది లక్షల ఎకరాల భూ పంపిణీ చేసిన ఘనత ఎర్రజెండాకు ఉందని సీపీఎం నాయకలు అన్నారు. బుధవారం పాన్‌గల్, తెల్లరాళ్ళపల్లి, తెల్లరాళ్ళపల్లితండా, రేమద్దులలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎండీ.జబ్బార్, బాల్యానాయక్, భగత్, వెంకటయ్య, నిర ంజన్ పాల్గొన్నారు.

అమరచింత: రైతాంగ పోరాటలో కమ్యూనిష్టుల కీలక పాత్ర వహించారని సీపీఐ మండల కార్యదర్శి అబ్రహం తెలిపారు. అమరులైన వీరుల త్యాగాలను స్మరిస్తు వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి భాస్కర్ పాల్గొన్నారు. సెప్టెంబర్ 17 ముమ్మాటికి విలీనదినమే అని సీపీఎం నాయకులు వెంకటేష్, అజయ్,రాఘవేంద్రలు అన్నారు.

వీపనగండ్ల: సాయుధ రైతాంగ పోరాటం అమరవీరుల స్ఫూర్తితో కొనసాగిందని వక్రీకరించాలని చూస్తే సహించేది లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ జబ్బార్ అన్నారు. నాగిరెడ్డి, మండల కార్యధర్శి బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూర్: సీపీఐ ఆధ్వర్యంలో సాయుధ పోరాటం చేసి రజాకార్లను తరిమికొట్టింది కమ్యూనిస్టులని సీపీఐ, సీపీఎం నాయకులు అన్నారు. అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళుర్పించి జెండాలను ఆవిష్కరించారు.

వనపర్తి రూరల్: విలీన ధినోత్సవం జరిపే విషయంలో బీఆర్‌ఎస్,కాంగ్రెస్ దొందు దొందేనని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు విమర్శించారు. బుదవారం పార్టీ కార్యాలాయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి రమేష్, ఎత్తంమహేష్ కళావతమ్మ, చంద్రయ్య, ఎర్రకురుమయ్య పాల్గొన్నారు.